క్లుప్తంగా

రేపు మండల పరిషత్ సమావేశం

ముదినేపల్లిరూరల్: ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయపు సమావేశపు హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.మల్లీశ్వరీ బుధవారం తెలిపారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు విధిగా పాల్గొనాలని కోరారు. ఎజెండాలో పొందుపరిచిన పలు అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని చెప్పారు.

మునిబాబుకు ఎమ్మెల్యే డీఎన్నార్ నివాళి



ముదినేపల్లిరూరల్: మండలంలోని వణుదుర్రుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నంగెడ్ల మునిబాబు భౌతికకాయానికి స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) బుధవారం నివాళులర్పించారు. మునిబాబు మంగళవారం మండలంలోని ప్రొద్దువాక వద్ద లారీ ఢీకొని దుర్మరణం పాలైన సంగతి విదితమే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎన్నార్ మునిబాబు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు శొంఠి నాగరాజు, రాచూరి కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యే నాని వ్యాఖ్యలపై రాద్ధాంతం సరికాదు

గుడివాడటౌన్: సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని బట్టి జనసేన నాయకులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వ్యాఖ్యలను పూర్తిగా వినాలన్నారు. సినీ నటుడు చిరంజీవి రాష్ట్ర ప్రభుత్వానికే కాదు సినీ పరిశ్రమలో ఉన్న పకోడీగాళ్లకు కూడా సూచనలు చేయాలని వ్యాఖ్యానిస్తే దానికి వక్ర భాష్యం పలికి రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కొడాలి నాని ఈ వ్యాఖ్యలు చేసినప్పుడు మేము ఆయనతో కూడా ఉన్నామని వారు అన్నారు. టీడీపీ నాయకులు చిరంజీవి అభిమానులను రెచ్చగొడుతూ పట్టణ వీధుల్లో అలజడి సృష్టించడం సరికాదన్నారు. నాయకులు పాలేటి శివ సుబ్రహ్మణ్యం(చంటి), మాజీ కౌన్సిలర్లు మాదాసు వెంకట లక్ష్మి, జ్యోతుల సత్యవేణి, వీరిశెట్టి నరసింహరావు, ఆంజనేయ ప్రసాద్, అద్దేపల్లి పురుషోత్తం, చుండూరి శేఖర్, పెద్ది కిషోర్, అడబాల అప్పారావు, తోట సాయికుమార్, జ్యోతుల మణికంఠ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పమిడిముక్కల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ కాసాని వేద సుప్రజ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సీహెచ్ విఠల్‌పాల్ తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

వాటర్ కూలర్ వితరణ

మండవల్లి: మండలంలోని ఉనికిలి పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు చైర్‌పర్సన్ నిమ్మగడ్డ చిన శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్, పీఏసీఎస్ డైరెక్టర్ కారే వెంకటలక్ష్మి రూ.10 వేలు విలువ చేసే వాటర్ కూలర్‌ను బుధవారం బహూకరించారు. పీఏసీఎస్ కార్యదర్శి కనుమూరి విజయలక్ష్మి, దాసరి కిషోర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఝాన్సీరాణి, ఏఎన్‌ఎం బి.సీతామహలక్ష్మి, కె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, జి.స్వాతి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఒకటో వార్డుకు ఒక నామినేషన్

మండవల్లి: మండలంలోని సింగనపూడి పంచాయతీలో 1వ వార్డు సభ్యుని ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఈ నెల 7న విడుదల కాగా బుధవారం ఒడుపు సునీత నామినేషన్ వేసినట్లు స్టేజ్ 1 ఆఫీసర్ కృష్ణారావు, ఈఓపీఆర్డీ బి ఆనందబాబు పేర్కొన్నారు. 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. 19న ఉప ఎన్నిక జరుగుతుందని, ఉప ఎన్నిక జరిగిన రోజే ఫలితాలు వెల్లడిస్తారని పేర్కొన్నారు.

47 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

కైకలూరు: ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శీతనపల్లి పీహెచ్‌సీలో 47 మంది గర్భిణులకు డాక్టరు సీహెచ్.హేమలత బుధవారం వైద్య పరీక్షలు చేశారు. ప్రతి గర్భిణికి ఐరన్ ఫోలిక్ ఆసిడ్, కాల్షియం సప్లిమెంట్లు పంపిణీ చేశారు. పరీక్షలకు హాజరైన గర్భిణులకు కైకలూరు సత్యసాయి సేవా సంఘం భోజన వసతి కల్పించారు. వైద్యురాలు అన్నపూర్ణ, వైద్య సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనులకు రుణపడి ఉందాం

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు

ముదినేపల్లిరూరల్: మాతృభూమి కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగధనులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోరారు. గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముదినేపల్లి సచివాలయం వద్ద నా భూమి–నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనాలు అర్పించడం ప్రతి ఒక్కరి విధి అని అన్నారు. ఈ సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరించి పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీటీసీ సభ్యుడు జంపాన కోటయ్య, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, కరేటి గోవిందరాజులు, కూనపురెడ్డి సత్యనారాయణ, కొల్లి నాని, జన్ను రాంబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో రమణబాబు, ఈవోపీఆర్డీ విజయసారథి, సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దేశ భక్తిని పెంపొందించాలి..

గుడివాడరూరల్: ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించే గుణాన్ని కలిగి ఉండాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమాలను మండల పరిధిలోని లింగవరం సచివాలయం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించడంతో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లు మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో వెంకటరమణ, నాయకులు కళ్లేపల్లి శంకరరావు, వీఆర్వో సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి అనూల, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శేరీవేల్పూరు గ్రామంలో..

ఆజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమాన్ని శేరీవేల్పూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహసీల్దార్ కె.ఆంజనేయులు పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలు నాటి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రామనపూడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో శేఖర్‌సింగ్, తటివర్రు గ్రామంలో పీఆర్ ఎఈ రామ్మోహనరావు, కల్వపూడి ఆగ్రహారంలో ఏవో బి.అనంతలక్ష్మిల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ఐ నాగబాబు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిద్దాం

గుడివాడటౌన్(నందివాడ): వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కుదరవల్లి సర్పంచ్ వసంతుల సత్యవతి అన్నారు. నా భూమి – నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి ఎదుగుదలకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రత్యేక అధికారి రూపేష్, ఎంపీటీసీ గుజ్జుల చైతన్య జ్యోతి, మాజీ ఎంపీటీసీ గొర్ల జయలక్ష్మి, గ్రామ కార్యదర్శి ప్రభాకరరావు, వసంతుల కృష్ణ, గుజ్జుల లాజరు తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ గ్రామంలో నాభూమి–నాదేశం, నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, ఎంపీడీవో కేవీ కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి రామ్మోహనరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో..

పమిడిముక్కల: మండలంలోని సచివాలయాలు, పాఠశాలల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శిలాఫలకాలను ఆవిష్కరించి, జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. అగినపర్రులో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో–2 శ్రీనివాస్, సర్పంచ్ కోట మణిరాజు, ఎంపీటీసీ జుఝువరపు శృతి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తాడంకిలో జరిగిన కార్యక్రమంలో ఏవో గణేష్‌రెడ్డి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో..

తోట్లవల్లూరు: భారత స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను ఎన్నటికీ మరువబోమని ఎంఈవో జి. వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కనకవల్లిలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.

ఎంఈఓ వెంకటేశ్వరరావు, సర్పంచ్ పీవీ నరసింహశర్మ, ఎంపీటీసీ సభ్యుడు మరీదు వెంకట శివ మధుబాబు జాతీయ జెండా ఎగురవేసి గ్రామంలో మొక్కలు నాటటంతో పాటు శిలాఫలకం ఆవిష్కరించి, పంచప్రాణ ప్రతిజ్ఞ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులు వెంపటి సోమయాజులు, మారేపల్లి రమాదేవిని ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి ఓగిరాల తిరుమల వెంకటరత్నం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



ముదినేపల్లిలో సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీపీ రామిశెట్టి తదితరులు



అగినపర్రులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మణిరాజు



కనకవల్లిలో సన్మానిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు, సర్పంచ్ నరసింహశర్మ



మొక్క నాటుతున్న సర్పంచ్ సత్యవతి తదితరులు

మొవ్వ మండలంలో..

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడి, పెదసనగల్లు, అవురుపూడి, కోసూరు, కొండవరం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శిలు, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరిగాయి. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ ప్రతిజ్ఞను నిర్వహించారు. కూచిపూడిలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, సర్పంచ్ కొండవీటి వెంకట రమణ విజయలక్ష్మి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఇస్లావత్ భవాని, నాయకులు రాజులపాటి మురళీ, కే అమరబాలేశ్వరరావు, కాపూరి పూర్ణచంద్రశర్మ పాల్గొని మొక్కలు నాటారు. సీనియర్ సిటిజన్లను సత్కరించారు.

పామర్రులో..

అడ్డాడ(పామర్రు): మండల పరిధిలోని కొమరవోలు, అడ్డాడ గ్రామాల్లో నా భూమి – నాదేశం కార్యక్రమాలను నిర్వహించామని ఎంపీడీవో వై.రామకృష్ణ తెలిపారు. దేశ సంక్షేమం కోసం ప్రాణాలను త్యాగాలు చేసిన మహనీయులు, సాహసవంతులు, వీరులను స్మరించుకోవాలన్నారు. మొక్కలు నాటారు. కొమరవోలు సర్పంచ్ దిరిశం రత్నకుమారి, ఎంపీటీసీ నాగ మల్లేశ్వరరావు, అడ్డాడ హైస్కూల్ హెచ్‌ఎం పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): అమరవీరుల త్యాగాలను మరువలేనివని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీలో నా భూమి – నా దేశం, నేలతల్లికి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కొసరాజు వీరయ్య కోడలు ప్రసూనాంబను అధికారులు, ఎంపీపీలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఎంఈవో జి.జగన్మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ఎజీఎల్ నరసింహారావు, కోఆప్షన్ సభ్యుడు శీరం రాధాకృష్ణవేణి, పెనుమాల పూర్ణకవిత, ఎన్ఆర్ఈజీఎస్, గ్రామ పంచాయతీ, వెలుగు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. కొత్తవరం గ్రామంలో తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, కుచికాయలపూడి గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజినీర్ పృథ్వీరాజ్, పెంజంద్ర గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి సునీల్, డోకిపర్రు గ్రామంలో ఎంఈవో–2 జి.గోపాలరావు, పోలిమెట్ల గ్రామంలో ఈవోపీఆర్డీ సీహెచ్ ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత మహోత్సవాలు నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రసూనాంబను సత్కరిస్తున్న ఎంపీపీ సురేష్, అధికారులు

స్వగ్రామానికి సేవ చేయడం అభినందనీయం



కైకలూరు(కలిదిండి): స్వగ్రామాలకు సేవ చేస్తున్న దాతలు అభినందనీయులని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. ఎడవల్లిలో రూ.6 లక్షలతో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రెవరెండ్ ఫాదర్ బత్తుల కెనాన్ జాన్ యతిరాజు, ఐజాక్ నోబుల్ కుమార్ నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనకదుర్గారాణి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచ్ తిరుమలశెట్టి జ్యోతి, ఎంపీటీసీ ఇమ్మానేని లక్ష్మణరావు, తిరుమాని రమేష్, నాయకులు నాగలక్ష్మి, శ్రీను, గాంధీ, రామకృష్ణ, బుజ్జి, సుబ్రహ్మణ్యం, నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ పరిశీలన

ముదినేపల్లిరూరల్: మండలంలోని పెయ్యేరులో పోలింగ్ బూత్‌ను మండల స్థాయి అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ పంచాయతీలో 2వ వార్డుకు సంబంధించి సభ్యుడి ఉప ఎన్నిక ఈ నెల 19న జరగనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పోలింగ్ బూత్‌ను ఇన్‌చార్జి ఎంపీడీవో కె.రమణబాబు, ఈవోపీఆర్డీ టీవీ సారథి, స్టేజ్ 1 ఆఫీసర్ జరీనా, పంచాయతీ కార్యదర్శి జే రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని వణుదుర్రు పంచాయతీ సర్పంచ్, పెయ్యేరు వార్డు సభ్యుని ఎంపిక కోసం 19న పోలింగ్ నిర్వహిస్తారన్నారు. ఇందుకు సంబంధించి బుధవారం సాయంత్రం వరకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని తెలిపారు.

వైఎస్సార్ బీమా అందజేత



పామర్రు: స్థానిక ఐదో సిగ్మెంట్ 19వ వార్డుకు చెందిన కొండేటి శివ కృష్ణ ఈనెల 8వ తేదీ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం కింద లక్ష రూపాయలు మంజూరు చేసింది. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుడి భార్య విజయలక్ష్మికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. మిగతా నగదును త్వరలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు కానుళ్ల కిషోర్, వీరాంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ కుందేటి రాణి, నాయకులు దక్షిణామూర్తి, నందిరాజు, బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డి.భాస్కరరెడ్డి, ఎస్.సుబ్రహ్మణ్యం, కొండేటి శివ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పల్లవి పాల్గొన్నారు.

పట్టణంలో పోలీస్ యాక్ట్–30 అమలు

గుడివాడరూరల్: గుడివాడ పట్టణంలో పోలీస్ యాక్ట్–30 అమలులో ఉందని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యాక్ట్‌లో భాగంగా పట్టణంలో ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించాలంటే కచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రజలు ఒక చోట గుమికూడి ఉండరాదని సూచించారు. యాక్ట్–30 అమలును అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో నేర రహిత సమాజమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

హెల్మెట్ విధిగా ధరించాలి

ముదినేపల్లిరూరల్: ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బి.వెంకటకుమార్ అన్నారు. ముదినేపల్లి సెంటర్‌లో ద్విచక్ర వాహనదారులకు సిబ్బందితో కలిసి బుధవారం హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

పథకాల అమలులో దేశంలోనే ఏపీ టాప్


ఉరుటూరు(పామర్రు): సంక్షేమ పథకాలను ప్రారంభించి పేద ప్రజలకు అందించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఏపీ ప్రభుత్వం ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. రాపర్ల సచివాలయ పరిధిలోని ఉరుటూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రతీ గడపలో వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం లబ్ధి చేకూరుతోందని చెప్పారు. గ్రామంలోని ప్రధాన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉందన్నారు. టెండర్లు పూర్తి అవగానే రహదారి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, బోగిన వెంకటేశ్వరమ్మ, కో ఆప్షన్ సభ్యుడు హస్మతుల్లా, గ్రామ సర్పంచ్ ఎం.శ్రీనవత, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పాలడుగు రాం ప్రసాద్, పెయ్యల రాజు, చిన్నం శ్రీను, ధనాల కృపావతి, నందిపాటి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉరుటూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, నాయకులు

సుబ్బారాయుడికి రూ.3 లక్షల విరాళం

ముదినేపల్లిరూరల్: సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్‌లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి దాత బుధవారం రూ.3 లక్షల విరాళాన్ని అందజేశారు. పెడన మండలం గొల్లగూడెంకు చెందిన చిలకంటి రామ్మోహనరావు జ్ఞాపకార్థం భార్య నాగమణి ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఒక షాపు నిర్మాణానికి విరాళాన్ని అందజేశారు. సహాయ కమిషనర్ నేల సంధ్య, ధర్మకర్తల మండలి సభ్యురాలు ఉప్పలపాటి మంగతాయారుకు విరాళాన్ని అందజేశారు. దాతను సత్కరించారు. స్వామివారి జన్మ నక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా శాంతి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై ఉంచి ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అందంగా అలంకరించి పూజలు చేసి కల్యాణం జరిపారు.



దాత కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న సంధ్య

నేడు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

కైకలూరు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అల్బెండజోల్ మాత్రలను గురువారం నుంచి పంపిణీ చేయనున్నట్లు శీతనపల్లి పీహెచ్‌సీ డాక్టర్లు హేమలత, అన్నపూర్ణ బుధవారం చెప్పారు. 1 నుంచి 4 ఏళ్ల వారికి మాత్ర పొడి చేసి పట్టించాలన్నారు. 5 నుంచి 19 సంవత్సరం వారికి భోజనం చేసిన తర్వాత నమిలి మింగించాలన్నారు. వైద్య అధికారి బి.హేమలత, డాక్టర్ కె.అన్నపూర్ణ, సిబ్బంది ఏఎస్ఎస్ఎన్.మూర్తి, జి.శ్రీనివాస్, కె.తాతారావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: అల్బెండజోల్ మాత్రల పంపిణీని విజయవంతం చేయాలని ఎంపీడీవో తుంగల స్వర్ణలత కోరారు. మండలంలోని యాకమూరులో బుధవారం అవగాహన ర్యాలీ జరిగింది. సర్పంచ్ గాదె కనకదుర్గ, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఆరోగ్య కార్యకర్త రాజకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేకు సహకరించండి

కైకలూరు: ఓటర్ల సర్వేకు బూత్ లెవల్ ఆఫీసర్లకు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్లు సహకారం అందించాలని కైకలూరు నియోజకవర్గ ఈఆర్వో, ఏలూరు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.బాబ్జీ కోరారు. ఓటర్ల సర్వే నేపథ్యంలో కైకలూరు తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దారు ఎండీ.ఇబ్రహీం, సీనియర్ అసిస్టెంట్ కోమలి, వైఎస్సార్ సీపీ నాయకుడు గుమ్మడి వెంకటేశ్వరరావు సహా అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

కైకలూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరూ ఘనంగా నిర్వహించాలని కై కలూరు సీనియర్ సివిల్ జడ్జి జి.షణ్ముఖరావు సూచించారు. తపాలాశాఖ నుంచి రూ.25కే అందిస్తోన్నా జాతీయ జెండా నమూనాను ఆయన బుధవారం ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి నమూనా జెండాను ఆవిష్కరించారు. కైకలూరు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ ఓ.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. అన్ని పోస్టాఫీసుల్లో జెండాలు అందుబాటులో ఉంటాయన్నారు. కైకలూరు సబ్‌పోస్ట్ మాస్టారు దానం ఆనంద్ వినయ్ కుమార్, ఎంవోఎస్‌పీలు దుర్గా ప్రసాద్, ఎ.మోహన్ వర్మ, పోస్టుమేన్లు ఎం.శ్రీనివాసరావు, టీ.రాజనారాయణ, సీహెచ్.అప్పారావు పాల్గొన్నారు.

హెడ్ పోస్టాఫీస్‌లో త్రివర్ణ పతాకాల విక్రయం

గుడివాడటౌన్: ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హెడ్‌పోస్టాఫీస్‌ల్లో త్రివర్ణ పతాకాలను విక్రయిస్తున్నట్లు హెడ్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసమూర్తి తెలిపారు. స్థానిక పోస్టాఫీస్ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు జాతీయ జెండాను ఎగురవేయాలనే సంకల్పంతో భారత ప్రభుత్వం 25 రూపాయలకే జెండాను అందించాలని తీర్మానించిందన్నారు. అందులో భాగంగా విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



కైకలూరు కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి షణ్ముఖరావు, పోస్టల్ ఉద్యోగులు

క్రైస్తవ మందిరాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పామర్రు: క్రైస్తవ మందిరాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో ఓ చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్, పాస్టర్ బండె ఐజక్ తో కలిసి బుధవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శాంతి, క్షమ, సహనం కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, చర్చి నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా ప్రభువు ఆశీర్వదించాలని కోరారు. చర్చి ఫాదర్ శీలం పూర్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు దొంతిరెడ్డి శ్రీరామిరెడ్డి, ఆరేపల్లి శ్రీహరి, సజ్జా సుబ్రహ్మణ్యం, నవుడు సింహా, ధనాల కృపావతి పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

వార్డు మెంబరుకు పరామర్శ

స్థానిక ఆరో వార్డు మెంబరు కిట్టు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు సన్మానం

పమిడిముక్కల: హెచ్‌ఎంగా పనిచేసి వల్లూరుపాలెం హైస్కూల్‌కు బదిలీపై వెళ్లిన స్వరాజ్యలక్ష్మి సేవలు ప్రశంసనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అగినపర్రు హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంగా ఇక్కడ పని చేసి వల్లూరుపాలెం బదిలీపై వెళ్లిన స్వరాజ్యలక్ష్మి, పదోన్నతిపై హెచ్‌ఎంగా గోగినేనిపాలెం హైస్కూల్‌కు వెళ్లిన తమ్మన వేణుగోపాలరావు, తాడంకి హైస్కూల్‌కు బదిలీపై వెళ్లిన పీడీ రవీంద్ర, సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, రికార్డ్ అసిస్టెంట్ రామ్మూర్తిలను విద్యా కుటుంబం తరపున ఘనంగా సత్కరించారు. తనకు సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వరాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఫణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.